# బడి పిల్లలం

పల్లవి : పిల్లలం బడి పిల్లలం – విరిసీ విరియని మల్లెలం ..పిల్లలం..
మబ్బున కురిసిన చినుకులం
నింగిన మెరిసిన మెరుపులం ..పిల్లలం..

చరణం: కల్లా కపటం తెలియని వాళ్ళం
పాల మీగడ తరగలం
కులమతాల వాసనంటని
చల్ల గాలి పరుగులం ..పిల్లలం..

చరణం: తెలివి తేటలు చూపుతాం
పెద్ద చదువులు చదువుతాం
తల్లిదండ్రుల పేరు నిలిపి
గౌరవాన్ని పొందుతాం ..పిల్లలం..

చరణం: ఆటలందే కాదు మేము
చదువులందు ముందునుంటాం
స్నేహ భావం కలిగి మేము
అందరొకటై మెలగుతాం ..పిల్లలం..

చరణం: పెద్ద వాళ్ళ మాట వింటూ
బుద్ధిగా మేం నడచుకుంటాం
తెలివినిచ్చే గురువు గారిని
దేవుడల్లే కొలుచుకుంటాం ..పిల్లలం..

రచన
డి.బి.చారి గారు

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com